**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.23-01-2022.**

# అనారోగ్యం కారణంగా మృతి చెందిన పోలీస్ జాగిలం " డాలీ "

## అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించిన విజయవాడ పోలీసులు.

పోలీస్ జాగిలాలు వాటికి అద్భుతమైన ఘ్రాణ శక్తి, అసమానమైన వినికిడి శక్తి, వాటికి ఎటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు అవసరం లేదు. నేరస్థుడు వదిలివెళ్లిన ఒక చిన్న ఆధారం ఉంటే చాలు, నేరస్థుడుని పసిగట్టి ఇట్టే పట్టేస్తాయి. సంఘ విద్రోహ శక్తులు కనబడకుండా పెట్టే పేలుడు పదార్థాల గుట్టును రట్టు చేసి, భారీ ప్రాణ మరియు ఆస్థి నష్టాలను నివారిస్తాయి. సాహస కృత్యాలు, విన్యాసాలు ప్రదర్శించి పోలీసు ఉన్నతాధికారుల నుండి ప్రసంశలు పొదుతున్నాయి. అవే మన విజయవాడ నగర ప్రజలకు సుపరిచితమైన పోలీస్ జాగిలాలు.

వాటి పని తీరు వలన ఇప్పటి వరకు విజయవాడ నగరంలో వి.ఐ.పి./వి.వి.ఐ.పి.ల రూట్ బందోబస్తులు, దసరా ఉత్సవాలు, భవానీ దీక్షలు, కృష్ణా పుష్కరాలు వంటి వివిధ బందోబస్తులలో ముందస్తుగా పోలీసు జాగిలాల ద్వారా తనిఖీలు చేసి దిగ్విజయంగా ఎటువంటి సంఘటనలకు ఆస్కారం లేకుడా, అనేక మంది ప్రముఖుల పర్యటనలో బాంబ్‌స్క్వాడ్ విభాగంలో గత 9 సంవత్సరాల నుండి సుదీర్ఘకాలం పాటు ఎనలేని సేవలను అందించి ప్రముఖ పాత్ర వహించిన పోలీస్ జాగిలం " డాలీ " ది.23.01.2022వ తేదీన ఆనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. డాలీ మృతిపై పోలీసు అధికారులు మరియు సిబ్బంది విచారం వ్యక్తం చేశారు.

పోలీస్ జాగిలం " డాలీ " ఇది లాబ్రాడార్ రీట్రీవర్ జాతికి చెందినది. ఇది ది.22.01.2013వ తేదీన జన్మించింది. దీన్ని హైదరాబాదులోని ఐ.ఐ.టి., ఐ.ఎస్.డబ్ల్యూ. శిక్షణ సెంటర్ నందు డాగ్ హ్యాండ్లర్ ఏ.ఆర్.హెచ్.సి-1111, ఏ.నర్సింహారావు ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొందింది. ఈ శిక్షణలో డాలీ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. 2015వ సంవత్సరంలో పంజాబ్‌లో జరిగిన ఆల్ ఇండియా డ్యూటీ మీట్ నందు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బెస్ట్ ఫెర్ఫార్మర్‌గా నిలిచింది. 9 సంవత్సరాల పాటు డాలీ తనదైన నైపుణ్యాన్ని, చాతుర్యాన్ని ప్రదర్శించుట ద్వారా వివిధ బందోబస్తులలో మరియు ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముఖ్య పాత్ర వహించిన డాలీ ఈ రోజు ది.23.01.2022వ తేదీన అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచింది.

ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు పోలీస్ జాగిలం డాలీ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆదేశాల మేరకు మరణించిన డాలీ భౌతికకాయానికి విజయవాడ సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ నందు సి.ఎస్.డబ్ల్యూ ఏ.సి.పి. శ్రీ వి.యస్.వాసన్ గారు మరియు పోలీస్ సిబ్బంది పూలమాలతో ఘనంగా శ్రద్ధాంజటి ఘటించి నివాళులు అర్పించి, పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో అధికార లాంచనాలతో పోలీస్ జాగిలం డాలీకి అంత్యక్రియలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

-- xx --